# మెట్రోలో 59కోట్ల ప్రయాణికులు

**59 కోట్ల ప్రయాణికుల మైలు రాయిని దాటిన మెట్రోరైలు**



హైదరాబాద్ మే 3 ప్రభాతవార్త : ప్రజాదరణ చూరగొంటున్న హైదరాబాద్ మెట్రో 50 కోట్ల ప్రయాణికుల మైలు రాయిని దాటింది. ప్రస్తుతం రోజూ సగటున 5లక్షల మంది ప్రయాణికులు మెట్రోలో గమ్యస్థానం చేరుతున్నారు. ఈ మేరకు ఎండి ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడించారు. గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్‌ను ఆవిష్కరించిన ఆయన మీడియాతో మాట్లాడారు. మెట్రోపై ప్రయాణికులకు నమ్మకం పెరిగిందని చెప్పారు. మెట్రో రైలు వల్ల 14.5 కోట్ల లీటర్ల ఇంధనం ఆదా అయ్యిందన్నారు, ప్రతి రోజూ సగటున 5.5లక్షల మంది ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. రెండో దశ మెట్రో రైలును కూడా ఇప్పటికే డిపిఆర్‌లు సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. నగరంలో మెట్రో రైలును 2017 నవంబరు 29న ప్రారంభించారు. తొలుత మియాపూర్ నుంచి అమీర్‌పేట- నాగోల్ మార్గంలో సేవలు మొదలు కాగా, 5 దశల్లో పూర్తిగా 69.2 కి.మీ అందుబాటులోకి వచ్చింది. కారిడార్-1 మియాపూర్ నుంచి ఎల్బీనగర్ మార్గంలో రెండున్నర లక్షల మంది నిత్యం ప్రయాణిస్తున్నారు. ఇదే స్థాయిలో కారిడార్-3 నాగోల్ నుంచి రాయదుర్గంలో రద్దీ ఉంటుంది. కారిడార్-2 జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు సగం మాత్రమే ఆపరేషన్ లోకి రావడంతో ప్రయాణికుల సంఖ్య స్వల్పంగా ఉంది. నిత్యం ప్రయాణిస్తున్న 5లక్షల మందిలో ఐటీ ఉద్యోగులే 1.50 లక్షల వరకు ఉన్నారని మెట్రో వర్గాలు అంటు న్నాయి. విద్యార్థులు 1.20 లక్షల వరకు రాకపోకలు సాగిస్తున్నారు. కాగా ఉదయం, సాయంత్రం మెట్రో రైళ్ల చాలక ప్రయాణి కులకు తిప్పలు తప్పడంలేదు. సరిపడా మెట్రో రైళ్లు లేకపోవడమే దీనికి కారణం. గత ప్రభుత్వం లీజుకైనా తీసుకుని నడపాలని ఆదేశించింది. ప్రభుత్వం మారడంతో ఈ ప్రతిపాదన ఆటకెక్కింది. కొత్త సర్కారు ఆదేశాలను బట్టి మెట్రో నడుచుకునే అవ కాశం ఉంది. ఎన్నికలు ముగిసిన అనంతరం సిఎం తో భేటీ తర్వాత దీనిపై స్పష్టత వచ్చే సూచనలు ఉన్నాయి.

## రహదారి.. మృత్యుదారి..

పక్క పక్క ఇళ్లలో ఉండే వారి మధ్య

రహదారి విషయంలో వివాదం

తలపై ఇనుప రాడ్‌తో మోది వ్యక్తి దారుణ హత్య

3లో



హైదరాబాద్ వార్త

# పోలీసుల కళ్లుగప్పి..

## కొత్త మార్గంలో గంజాయి సరఫరా.. మత్తు కూపంలో బాధితులు

తెలంగాణ స్టేట్ న్యాబ్, ఎస్ఓటీ, టాస్క్ ఫోర్స్ వంటి విభాగాలు భాగ్యనగరంలో ఎప్పటికప్పుడు మత్తుపదార్థాల ముఠాలను కట్టడి చేస్తున్నా గానీ, పోలీసుల కళ్ళుగప్పి సరికొత్త పంధాలతో డ్రగ్ స్మగ్లర్లు తమ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. చిన్న చిన్న పొట్లాల స్థాయి నుంచి సిగరెట్ల రూపంలో, చాక్లెట్ల రూపంలోనూ గంజాయిని విక్రయించే స్మగ్లర్లు, మత్తు పధార్థాల దందాలో కొత్త పంథాకి తెరతీశారు. ఎండలు మండిపోతుండడంతో గంజాయిని పొడిగా చేసి మిల్క్‌షేక్‌లో కలిపి అమ్మడమే కాకుండా వంటకాల్లోనూ, హ్యాష్ ఆయిల్ రూపంలో ఐస్‌క్రీమ్‌లపై చల్లి విక్రయిస్తున్నారు.

**మిల్క్‌షేక్‌లో, సాంబార్‌లో, తినుబండారాల్లో కూడా ■ పోలీసుల కళ్ళుగప్పిన స్మగ్లర్లు**



హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త: ఇటీవలె జగద్గిరి గుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక కిరాణా దుకాణంపై దాడి చేసిన సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు పెద్ద మొత్తంలో గంజాయి పొడిని పట్టుకున్నారు. మొదట దుకాణదారుడు అది గంజాయి పొడి కాదనీ, మారుపేరుతో విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. ఈ పొడిని పాలలోనూ, మిల్క్‌షేక్‌లోనూ కలిపి తాగుతారని దుకాణం యజమాని బుకాయించడంతో పోలీసులు పరీక్షించి అది గంజాయి పొడిగా తేల్చారు. కిరాణాకొట్టు యజమానిని అదుపులోకి తీసుకుని గంజాయి పొడి బస్తాలను, 26 కిలోల గంజాయి చాక్లెట్లనూ స్వాధీనం చేసుకు న్నారు. పలు సందర్భాలలో ఐస్‌క్రీములపై గంజాయి హ్యాష్ ఆయిల్‌ను చల్లి విక్రయిస్తుండగా కూడా పోలీసులు దాడులు చేశారు. ఎన్నికల సమయం కావడంతో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు బీహార్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కి ఎక్కువగా చాక్లెట్ల రూపంలో గంజాయి రవాణా జరుగుతోందని గుర్తించారు. నగరంలో వీటిపై నిఘా పటిష్టమవ్వడంతో గంజాయిని పొడిగా మార్చి మారుపేర్లతో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**పాలు, హార్లిక్స్, బూస్టులలో కూడా:** పోలీసుల కళ్ళుగప్పి గంజాయిని పొడిగా చేసి మారు పేర్లతో విక్రయిస్తున్న కొందరు వ్యాపారులు, ఆరోగ్యానికి మేలంటూ పాలూ, హార్లిక్స్, బూస్ట్ వంటి వాటిలోనూ, సాంబారు, కూరలలో కూడా కలుపుతున్నట్లు తాజాగా వెల్లడైంది. గంజాయి కలిపిన ఏ పానీయాన్నైనా త్రాగితే, దాదాపు 7 గంటలపాటు మత్తులోనే ఉండిపోయే ప్రమాదముంది. నగరంలో మిల్క్‌షేక్‌ల దందా కూడా రోజురోజుకీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. తమపై నిఘా తక్కువ ఉండే విధంగా పథకం వేసిన స్మగ్లర్లు గంజాయిని హ్యాష్ ఆయిల్‌గా మార్చి రంగు రంగుల నీళ్ళ సీసాల్లో నింపి, గంజాయి పిప్పిని తినుబంధారాల్లో కలిపి వివిద రాష్ట్రల నుంచి తెలంగాణకు తరలిస్తున్నారు. నగర శివారుల్లోని కొన్ని కిరాణా దుకాణాలూ, పాన్ డబ్బాల్లో గంజాయిని, రాజస్థాన్ నుంచి తీసుకొచ్చే ఓపియంనూ గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. గంజాయి, ఓపియం లాంటి పలు మత్తు పదార్థాలను తొలుత రూ.50, లేదా అంతకంటే తక్కువ ధరకు అమ్ముతారు. 'ఈ ఒక్కసారికీ చూద్దాం' అనుకునే యువత వీటిని ప్రయత్నిస్తూ, మత్తు కూపంలో కూరుకుపోతున్నారు.

**కారులో వచ్చిన వ్యక్తి నడుచుకుంటూ వెళ్ళాడు..** కారులో పదు కిలో మీటర్ల దూరం వచ్చిన వ్యక్తి, పాన్ వేసుకున్న అనంతరం తన కారుని అక్కడే మరచిపోయి నడుచుకుంటూ ఇంటికి వెళ్ళిన ఘటన గతంలో చోటు చేసుకుంది. అనంతరం రోజంతా నిద్రపోయిన ఆ వ్యక్తి మెళకువ వచ్చాకా తన కారు లేకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. వారి దర్యాప్తులో తేలిందేంటంటే, కారు పోగొట్టుకున్న వ్యక్తి కొకైన్ కలిపిన పాన్ ఇచ్చిన ఆనందంలో మత్తులో తేలిపోతూ కారులో వచ్చిన విషయాన్ని మరచి నడుచుకుంటూ ఇంటికి వచ్చేశాడని తెలిసింది. తరచూ అతడికి గుట్టు చప్పుడు కాకుండా రెండు కొకైన్ గీతలతో కిళ్ళీను విక్రయించే పాన్ డబ్బా వ్యాపారి, అనుకోకుండా మూడు గీతలు గీయడం వల్ల జరిగిన పరిణామం పదుల కిలోమీటర్ల గమ్మత్తైన నడక. ఈ కేసులో కొకైన్‌కి బానిసైన వ్యక్తి నగర ట్రాన్స్‌పోర్ట్ విభాగం అడిషనల్ కమీషనర్ సైదులుగా గుర్తించబడడం విచారకరం. కొకైన్ తీసుకుంటే నాడీ వ్యవస్థ, గుండె కండరాలూ ఉత్తేజం చెందిన భావన కలుగుతుందనీ, మూత్రపిండాలను ఎక్కువగా పని చేయించడమే కాకుండా మానసిక చైతన్యానికి ప్రేరేపించి, కంటిచూపు, వినికిడి శక్తి పెరిగినట్టుగా, అలసట తగ్గినట్టుగా తెలుస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నూతన ఉత్సాహమంతా తాత్కాలిక మేననీ, కొకైన్‌కు బానిసగా మారితే మనిషిలో టెన్షన్ పెరగడం, మాట సరిగ్గా రాకపో వడం, చేతులు, కాళ్ళూ వణికి ఫిట్స్‌కు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. చాలామంది యువ త అందం పెరగడానికి కొకైన్ ఉప యోగ పడు తుందనే అపోహలో ఉన్నారనీ, అమ్మకం దారుల ప్రచారమార్గాల్లో అదొకభాగం మాత్రమేనని తెలిపారు.

# ఎన్నికల బందోబస్తుపై ఏర్పాట్లు

✦ **డిఆర్‌ఎసి సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, నగర సిపి శ్రీనివాస్‌రెడ్డి**

✦ **బందోబస్తు, ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు**




**ఏర్పాట్లను పరిశీలిస్తున్న రోనాల్డ్‌రోస్, నగర సిపి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు**

హైదరాబాద్, మే 3,ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన పలు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను శుక్రవారం సిపి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. మాసబ్‌ట్యాంక్‌లోని జెఎన్టీయు, ఫైఆర్ట్ యూనీవర్సీటీలో ఏర్పాటు చేసిన డిఆర్‌సి సెంటర్, ముషీరాబాద్ సెగ్మెంట్‌లో దోమలగూడ ఏవీ కాలేజీ, అంబర్‌పేట్ సెగ్మెంట్‌లో నారాయణగూడ రాజా బహదూర్‌వెంకట రామిరెడ్డి మహిళా కాలేజ్, సనత్‌నగర్ సెగ్మెంట్‌లో తార్నాక ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఫర్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ లా కాలేజీ పక్కన ఏర్పాటు చేసిన డిఆర్‌సి సెంటర్లను పరిశీలించారు. అలాగే సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఓయూ క్యాంపస్, ప్రొఫెసర్ జి.రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఖైరతాబాద్ సెగ్మెంట్‌లో యూసుఫ్‌గూడ, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం, నార్త్‌సైడ్ చెక్‌పోస్టు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు సౌత్‌వైపు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం, సికింద్రబాద్ కంటోన్మెంట్‌లోని ఎస్ఐఐటి వెస్లీ కాలేజ్ ఫస్ట్ ఫ్లోర్ ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు వెస్లి కాలేజ్ థర్డ్‌ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన డిఆర్సీ సెంటరన్లను సందర్శించారు. అలాగే హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మలక్‌పేట్ సెగ్మెంట్‌లో అంబర్‌పేట్ జిహెచ్‌ఎంసి ఇండోర్‌స్టేడియం, గోషామహాల్ సెగ్మెంట్‌లో కోటి ఉమెన్స్ కాలేజ్ ఆడిటోరియం, యాకుత్‌పురా సెగ్మెంట్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయం, చార్మినార్ సెగ్మెంట్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిఆర్‌ఎసి సెంటర్లను పరిశీలించి పలుసూచనలు చేశారు. అలాగే హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవటానికి ఏర్పాటు చేసిన ఆల్ సెయింట్స్ హైస్కూల్, ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ నుంచి చాంద్రాయణగుట్ట సెగ్మెంట్‌లో ఫతే మైదాన్ నిజాం కాలేజీ లైబ్రరీ హాల్, కార్వాన్ సెగ్మెంట్ మాసాబ్ ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్ బండ్లగూడలోని అరోరా లీగల్ సైన్స్, అకాడమీలో ఏర్పాటు చేసిన డిఆర్‌ఎసి సెంటరన్లను, ఓటర్‌ఫెసిలిటీ సెంటర్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న ప్రక్రియ పరిశీలించారు. హెల్ప్‌డెస్క్‌లో సిబ్బంది అందిస్తున్న సేవలు, ఓటరులిస్టులో ఓటర్ పేరు చెక్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి గందరగోళానికి గురికాకుండా సజావుగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌లో సిబ్బంది సహాయం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకర్గ ఆర్వో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కంటోన్మెంట్ సిఈవో, ఆర్వో మధుకర్ నాయక్, అడిషనల్ సిపి విక్రంసింగ్ మాన్, పాల్గొన్నారు.

## ఎన్నికల పోస్టల్ బ్యాలట్, స్ట్రాంగ్ రూమ్ కేంద్రాలను పరిశీలించిన ఉన్నతాధికారులు

3లో

## నడుచుకుంటూ వెళ్తుండగా విద్యుత్‌షాక్

**హార్డ్‌వేర్ ఇంజనీర్ దుర్మరణం**



**మృతి చెందిన తుమ్మ భావన ఋషి**

యూసుఫ్‌గూడ, మే 3, ప్రభాతవార్త : యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ ప్రధాన రహదారిలో నడుచుకుంటూ స్థంభం పక్కనుంచి వెళుతున్న యువ హార్డ్‌వేర్ ఇంజనీర్ విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వివరాలలోకి వెళితే శుక్రవారం మధ్యాహ్నం కృష్ణానగర్‌లోని ప్రధాన రహదారి వెంట నడుచుకుంటూ వెళుతున్న హార్డ్ వేర్ ఇంజనీర్ తుమ్మ భావన ఋషి (35) ప్రమాదవశాత్తు చెయ్యి స్థంభానికి తగలడంతో ఒక్కసారిగా కరెంటు షాక్ తగిలి ఋషి అక్కడిక్కడే మృతి చెందాడు. చుట్టు ప్రక్కల వాళ్ళు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నకిలీ డాక్టర్ అరెస్టు



**నకిలీ డాక్టర్‌ను అదుపులోకి తీసుకున్న డ్రగ్ అధికారులు**

కంటోన్మెంట్, మే 3 ప్రభాత వార్త: యువ క్లీనిక్ పేరుతో నకిలీ, నకిలీ రిజిస్ట్రేషన్, ఎంబిబిఎస్ సర్టిఫికెట్‌తో వైద్యం చేస్తున్న ఓ నకిలీ డాక్టర్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు గుట్టురట్టు చేశారు. ఆ క్లీనిక్‌పై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ సింగ్ నేతృత్వంలో గురువారం రాత్రి దాడులు నిర్వహిం చారు. అతని వద్ద నుంచి 2 లక్షల విలువ చేసే మందుల ను స్వాధీనం చేసుకొని తుకారాంగేట్ పోలీస్‌లకు అప్పగించారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు ఆధ్వర్యంలో ఎస్ఐ నరేశ్ దర్యాప్తు చేస్తున్నారు.

# నిజాయితీ పరులను ఎన్నుకోండి

➡ **రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్**



**ఎంజిఐటి కళాశాలలో ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు**

నార్సింగి, మే 3 ప్రభాతవార్త : ఓటు హక్కు వచ్చిన ప్రతీ పౌరుడు నిర్భయంగా ఓట్లు వేయాలని... బంగారు భవిష్యత్తు కోసం నిజాయతీ పరులను ఎన్నుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు. శుక్రవారం గండిపేటలోని ఎంజిఐటి కళాశాలలో "ఓట్ ఫర్ ష్యూర్" అనే కార్యక్రమాన్ని యంగిస్తాన్ ఫౌండేషన్, ఎన్ఎస్ఎస్ శాఖలు సమన్వయంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి యువతీ, యువకులకు ప్రజాస్వామ్యంలో "ఓటు" ఎంత ముఖ్యమైందో వివరించారు. పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానాలు చెప్పారు. సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రం ఓటు అని, తమకు సరైన సౌకర్యాలు కల్పించని ప్రజా ప్రతినిధులను అధికారమనే గద్దె నుంచి దింపే దివ్యాస్త్రం ఓటు అని వివరించారు. ఈ అస్త్రంను ఓటు హక్కు వచ్చిన ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. నేనొక్కడినే వేయుంటే ఏమవుతుందిలే అనుకోవద్దని, ఓటు వేయడం మన బాధ్యత అని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేసి రావాలన్నారు. గ్రామాలల్లో ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి, వరుసల్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకుం టున్నారని, పట్టణ ప్రాంతాలలోనే అధికశాతం చదువుకున్న వారే ఓటు హక్కును ఉపయోగించుకోలేకపోతున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీ ఉంటుందని, వరుసల్లో ఏమి నిలబడుతామని, సినిమాలకు, పార్కులకు వెళ్తుంటారన్నారు. ఎన్నికల కమీషన్ ఓటు వచ్చిన ప్రతీ ఒక్కరిలో చైతన్యం తీసుకు వచ్చి ఓట్లు వేయించాలని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, కళాశాలలు, బస్టాపులు, ప్రధాన కూడళ్లు, రైతు బజార్లు ఇలా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడే అన్ని ప్రాంతాలలో 'ఓటు' హక్కు వినియోగంపై సభలు, సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతంను పెంచేందుకు విశేషమైన కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా యువత తమ భవితను బాగు చేసే నేతలను ఎన్నుకోవాలంటే విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిమాసింగ్ తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై హీరాలాల్, అలేఖ్య, సింధూర, హరి చరణ్, భవేష్, అమృత, శ్రీలేఖ, కౌశిక్, కాశ్వీ, హన్స్, అభిషేక్ శ్రీయ, గణేష్, భువన్ తదితర విద్యార్థులు చేసిన నృత్య నాటకం ఆహుతులను విశేషకంగా ఆకట్టుకుంది. అనంతరం వందలాది మంది విద్యార్థులు నిలబడి, చేయి ముందుకు చాచి ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్యంను కాపాడుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, బండ్లగూడ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి, యంగిస్తాన్ ఆపరేషన్ మేనేజర్ రుత్విక, డిఆర్‌డిఓ శ్రీలత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# 'ఓట్ ఫ్రం హోమ్'

ఇంటివద్దే ఓటువేయించేలా కార్యక్రమం

**121 మంది వృద్ధులు, వికాలాంగుల వినియోగం**

వికలాంగుడి ఇంటికి వెళ్లిన కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి



**వికలాంగుడితో కలిసి మోకాళ్లపై కూర్చున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం వృద్ధులు, వికలాంగుల కోసం తీసుకువచ్చిన "ఓట్ ఫ్రమ్ హోమ్ "కార్యక్రమం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఎన్నికల సిబ్బంది సగదు ఓటరు ఇంటివద్దకే వెళ్ళి ఓటు వేయించే కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్, తాళ్లగడ్డ బస్‌స్టాప్ కార్వాన్ రోడ్డు సమీపంలోని ఎన్.భాస్కరచారి అనే వికలాంగుడి ఇంటివద్ద శుక్రవారం ఓటువేసే కార్యక్రమాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా భాస్కర్‌చారి తన ఇంటి నుంచే ఈసిఐ నిబంధనలకు అనుగుణంగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో తన ఓటు హక్కు వినియోగించుకోగా భాస్కరచారిని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 85ఏళ్లు దాటిన వృద్దులు, 40శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ఇంటినుంచే ఓటు వేసేలా కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధి నియోజకవర్గంలో 121 మంది హోమ్ ఓటింగ్ వినియోగించుకున్నారని తెలిపారు. శనివారం కూడా ఈ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బిఎన్‌వోలు పాల్గొన్నారు.

# సవాళ్లు విసురుతున్న సైబర్ నేరగాళ్లు

**విద్య లేనివాడు సైబర్ నేరగాడు**

**విద్య ఉన్నవాడు బాధితుడు**

**అంతుబట్టని సైబర్ నేరగాళ్ళ ప్రణాళికలు**

**సైబర్ నేరాల వలయంలో**

**దిక్కు తోచని సామాన్యులు, విద్యావంతులు**

విద్య లేనివాడు వింత పశువు అని తెలుగు పాఠాల్లో చదువుకున్నాం. కానీ సాంకేతికత వల్ల ప్రస్తుత పరిస్థితి మారింది. ఇప్పుడు విద్య లేనివాడు సైబర్ నేరగాడు అనే నానుడి వెలుగులోకి వచ్చింది. కనీసం పాఠశాల చదువైనా పూర్తి చేయని వాళ్ళు సైబర్ నేరస్థుల అవతారం ఎత్తుతుంటే, వారి బారిన పడి దోపిడీలకూ, మోసాలకూ గురైన బాధితుల్లో పీహెచ్‌డీ స్కాలర్‌లుండడం నిర్ఘాంతపోయే పరిణామంగా ప్రస్తుత పరిస్థితి మారింది.




హైదరాబాద్, మే 3, ప్రభాత వార్త: కనీస చదువు లేని కొంతమంది సైబర్ నేరగాళ్ళు తాము చేసే మోసానికి సంబంధించిన వివరాలతో పాటూ, ఆ పరిభాషను అలవర్చుకుని సామాన్యుల నుంచి డబ్బు దోపిడీ చేస్తున్నారు. ఇది గమనించని ఎంతోమంది సామాన్యులు వారి చేతుల్లో మోసపోతున్నారు. ఫిషింగ్, మెయిల్ స్పామ్, రాన్సమ్ వేర్ దాడులని దాటుకుని నకిలీ ప్రకటనల ద్వారా, క్రెడిట్ డెబిట్ కార్డుల ద్వారా, ఉద్యోగాల పేరుతో, పెట్టుబడి పేరుతో, లోన్ యాప్ ముసుగులో అధిక వడ్డీల పేరుతో, అంతర్జాతీయ కొరియర్ పేరుతో, బ్యాంకుల కేవైసీ పేరుతో, ముంబై పోలీసుల పేరుతో వీడియోకాల్ ద్వారా, ఫోన్లు దొంగిలించి యుపీఐ ద్వారా చేసే వివిధ ఆన్‌లైన్ దొంగతనాలూ, మోసాలు తరచూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే సైబర్ నేరాలు 15 శాతానికి పైగా పెరిగాయని అధికారిక రికార్డులు చెబుతున్నాయి. డిజిటల్ లావాదేవీలు పెరగడంతో సైబర్ నేరస్థులు బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు కాజేయడం ఎక్కువైంది. సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మిన బాధితులు తమ స్వలాభం కోసం ఆరాటపడతారు. తాము మోసం చేసే కేటగిరికి చెందిన పరిభాషను మిగతా సిటీ 3వ పేజీలో

## కార్మికుల హక్కులు పరిరక్షించడంలో ఐఎన్‌టియుసిదే కీలక పాత్ర : చింతల నాగరాజు




ఐఎన్‌టియుసి 77వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న చింతల నాగరాజు

జీడిమెట్ల, మే 3 ప్రభాతవార్త కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐఎన్‌టియుసిదే కీలక పాత్ర అని రాష్ట్ర కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. శుక్రవారం ఐఎన్‌టియుసి 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐఎన్‌టియుసి ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. స్వతంత్ర్యం అనంతరం కేంద్రంలో కాంగ్రెస్ పాలనలో కార్మిక చట్టాలను కనీస వేతనాలను సామాజిక భద్రత కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) భారతదేశంలోనే ఒక జాతీయ ట్రేడ్ యూనియన్ కేంద్రం, 3 మే 1947న స్థాపించబడిందన్నారు. ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్‌తో అనుబంధంగా ఉంది. ఐఎన్‌టియుసి 30 మిలియన్స్‌కు పైగా సభ్యత్వాన్ని క్లెయిమ్ చేస్తుందన్నారు.

## కార్డినల్ పూల ఆంథోని ఆశీర్వాదం తీసుకున్న కిషన్ రెడ్డి, ఈటెల



కంటోన్మెంట్, మే 3 ప్రభాతవార్త: హైదరాబాద్ ఆర్చ్ డాయాసిస్ బిషప్ కార్డినల్ పూల ఆంథోనిని శుక్రవారం సికింద్రాబాద్‌లోని డాయాసిస్ బిషప్ కార్యాలయంలో కేంద్ర మంత్రి,సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవిలత, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ వంశా తిలక్‌లు కార్డినల్ పూల ఆంథోనిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్డినల్ వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు జె.రామక్రిష్ణ, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్, నాయకులు అరుణ్ రాజ్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ జాతీయ నేత మృతిపట్ల సంతాపం

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 3, ప్రభాతవార్త : సిపిఐ జాతీయ కార్యదర్శివర్గసభ్యులు అతుల్ కుమార్ అంజన్ అకాల మరణం పట్ల మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ,పలువురు సిపిఐ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా సిపిఐ సమితి నాయకులు ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. జిల్లా కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్, పలువురు జిల్లా నాయకులు జి.దామోదర్‌రెడ్డి, ఉమా మహేశ్, ఆర్.కృష్ణమూర్తి, సిహెచ్ దశరథ, జె.లక్ష్మి, టి.శంకర్, ఎస్.శంకర్‌రావు, ఎస్.వెంకట్‌రెడ్డి, కె.స్వామి, రచ్చ కిషన్, కె.ధర్మేంధ్ర, హరినాధరావు, పలువురు పాల్గొని ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. ఆయన మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.

### బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కీసర, మార్చి3, ప్రభాతవార్త : చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి షోడశ 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త శ్రీ హరిగౌడ్‌లు తెలిపారు.ఈ సారి బ్రహ్మోత్సవాలు వేసవి కాలం సెలవు దినాల్లో రావడంతో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల అధికంగా ఉంటుందన్నారు.భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు,సోలీస్ ఐ కేర్ వారి ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ,ముషీరాబాద్ కేర్ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,పార్కింగ్ సదుపాయం,ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగు నాలుగు రోజులు లక్ష్మీనృసింహ్మాస్వామి చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి బోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రహదారి.. మృత్యుదారి..

**పక్క పక్క ఇళ్లలో ఉండే వారి మధ్య రహదారి విషయంలో వివాదం**

**తలపై ఇనుప రాడ్‌తో మోది వ్యక్తి దారుణ హత్య**



హత్యకు గురైన శ్రీనివాస్ మృతదేహం

గచ్చిబౌలి, మే 3 ప్రభాతవార్త : తలపై ఇనుప రాడ్‌తో కొట్టి వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పక్క పక్కన ఇళ్లలో ఉండే వ్యక్తుల మధ్య రహదారి విషయంలో గతకొంత కాలంగా ఏర్పడిన వివాదమే ఈ హత్యకు కారణమైంది. పాత విషయాలను మనస్సులో పెట్టుకున్న పక్కింటి వ్యక్తి హోటల్ నిర్వాహకుడి మీద ఇనుపరాడ్‌తో దాడి చేసి గాయపరిచాడు. తీవ్ర గాయాలైన హోటల్ నిర్వాహకుడు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతిచెందాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... కొండాపూర్ పరిధిలోని వైట్‌ఫీల్డ్స్‌లో కుటుంబంతో నివాసం ఉండే చెల్లూరి శ్రీనివాస్(54) తన కుమారుడు కేశవ్ వినయ్‌తో కలిసి గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో సిఎస్ డిలైట్ ఇన్ పేరుతో హోటల్ నిర్వహిస్తున్నాడు. కాగా శ్రీనివాస్ తాను నిర్వహిస్తున్న హోటల్ వెనుక వైపు ఇంట్లో ఓ గదిని అద్దెకు తీసుకొని స్టోర్ రూమ్‌గా వాడుకుంటున్నాడు. ఈ స్టోర్ రూమ్‌కు వెళ్లే రహదారి విషయంలో సదరు నివాసానికి పక్కనే ఉన్న ఇంటి యజమాని మహేందర్(35)తో గత సంవత్సరం క్రితం శ్రీనివాస్‌కు గొడవ జరిగింది. ఈ విషయమై స్థానిక బస్తీ పెద్దల మధ్య పంచాయతీ పెట్టగా, మహేందర్ తీరును బస్తీ పెద్దలు మందలించారు. దీంతో స్థానికుల ముందు తన పరువు పోయిందని మహేందర్ మనస్సులో శ్రీనివాస్ మీద కోపాన్ని పెంచుకున్నాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మాటలు లేవు. ఈక్రమంలో గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో శ్రీనివాస్ తన హోటల్‌లో ఉండగా, కుమారుడు సైతం హోటల్ కౌంటర్ వద్ద ఉన్నాడు. అదే సమయంలో చేతిలో ఇనుప రాడ్‌తో అక్కడికి వచ్చిన మహేందర్ ఒక్కసారిగా ఇనుపరాడ్‌తో శ్రీనివాస్ తలపై దాడి చేశాడు. విషయం గమనించిన శ్రీనివాస్ కుమారుడు వినయ్ అడ్డుకోవడంతో పాటు తీవ్ర గాయాలతో ఉన్న శ్రీనివాస్‌ను స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ అర్థరాత్రి 12గంటల ప్రాంతంలో మృతిచెందాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సవాళ్లు విసురుతున్న సైబర్ నేరగాళ్లు

మొదటి పేజీ తరువాయి..

ప్రయోగిస్తూ అవతలి వ్యక్తి తాను మాట్లాడే ఇంగ్లీషులో తడబడినా, తప్పులు దొర్లినా సరైన వ్యక్తి దగ్గరే తాము లావాదేవీ చేసుకుంటున్నామా అని అనుమానించకుండా, వారు చెప్పినట్లే చేసి, అనంతరం మోసపోయామని గ్రహిస్తున్నారు.

**నకిలీ పేరుతో బ్యాంకు ఖాతాలు**

రోజుకు రూ.1000 సంపాదించుకునే ఆన్‌లైన్ పార్ట్ టైమ్ ఉద్యోగం పేరుతో నగరానికి చెందిన విద్యార్థి వద్ద నుంచి రూ.10,000 కాజేసిన సైబర్ మోసాల నుంచి గ్రూప్ వన్, గ్రూప్ టూ ఉద్యోగాలిప్పిస్తామని లక్షల్లో డబ్బు దండుకునే భారీ మోసాల వరకూ సైబర్ క్రైమ్ ఫిర్యాదులు పెరుగుతూనే ఉన్నాయి. ఉద్యోగాల పేరుతో చేసే సైబర్ నేరాలకు నగదు బదిలీ కొరకు నకిలీ పేరుతో తాత్కాలిక బ్యాంకు ఖాతాలు ఉంటాయి. వాటిని సమకూరుస్తున్న ఫీల్డ్ మార్కెటింగ్ ఉద్యోగస్థులకు ప్రతీ నెలా కొంత శాతం కమీషన్ ఇస్తూ వస్తున్నారు సైబర్ నేరగాళ్ళు. అంటే వీళ్ళు చేసే నేరంలో ఆ చిరుద్యోగులు కూడా భాగస్వాములవుతున్నారు. తమను మోసం చేయడానికి సైబర్ దొంగలు ముందస్తు ప్రణాళికలో భాగంగా నకిలీ పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరుస్తారని ఏ సామాన్యుడి ఊహాకి కూడా అందని పరిస్థితి నెలకొంది. పార్ట్ టైమ్ ఉద్యోగాలతో ఎరవేసి అనంతరం క్రిప్టో కరెన్సీ, షేర్ మార్కెట్ పేరుతో పెట్టుబడులు పెట్టించే నెపంతో నిజాంపేటకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థిని వద్ద నుండి రూ.49లక్షలు కాజేసిన కేరళ సైబర్ నేరగాళ్ళను, వారి మోసాలకు సహకరిస్తూ బ్యాంకు ఖాతాలు సమకూర్చిన ఇద్దరు ప్రైవేటు బ్యాంకులో పని చేసే మార్కెటింగ్ ఉద్యోగులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఈ బ్యాంకు ఖాతాలను 50కి పైగా సైబర్ నేరాల్లో నిందితులు వినియోగించినట్టు పోలీసులు గుర్తించారు. సామాన్యులతో ఎటువంటి లావాదేవీ చేస్తున్న వ్యక్తైనా ముందుగా తమ ఖాతాలో కొంత సొమ్ము జమ చేయమనీ, పనవ్వగానే అవి తిరిగి పంపిస్తామనీ చెబితే, అవతలి వ్యక్తి ఖచ్చితంగా సైబర్ నేరస్థుడిగా గుర్తించాలనీ, డబ్బు పంపడం ఎంత ఆలస్యమైతే, బాధితులని వాళ్ళు అంత కంగారు పెడతారనీ, సాధ్యమైనంత మొత్తంలో డబ్బు దోచేసే పనిలో భాగంగా సామాన్యులను డబ్బు కోసం ఒత్తిడి చేయడం, లేదా నకిలీ పోలీసుల పేరుతో గనుక ఫోన్ చేస్తే త్వరగా డబ్బు జమ చేయమని బెదిరింపులకు పాల్పడడం వంటివి చేస్తుంటారని ఈ చర్యలను క్షుణ్ణంగా గమనిస్తే సైబర్ నేరస్థులను గుర్తించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రారంభమైన చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

కీసర,మార్చి3,ప్రభాతవార్త : ప్రముఖ వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం స్వామి వారికి ఉత్సవ ప్రారంభస్నపనమంతో ప్రారంభమయ్యాయి.ఈ నెల 6వ తేదీ సోమవారం వరకు జరుగనున్న షోడశ 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్‌లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఇంటి నుండి చీర్యాల గ్రామంలో ఊరేగింపుగా స్వామి వారి గ్రామోత్సవం (ఊరేగింపు సేవ) జరిగి దేవాలయానికి చేరుకుంటారని తెలిపారు.చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి వారిని దర్శించుకుని తలచుకుంటే ఏదైనా కోరిక నెరవేరుతుందని భక్తుల నమ్మకం.ఈ సారి బ్రహ్మోత్సవాలకు పులువురు మంత్రులు,ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొంటారని ఆలయ చైర్మన్ తెలిపారు.4వ తేదీ శనివారం ఉదయం 4 గంటల నుండి 8 గంటల వరకు బాలభోగము,స్వామి వారికి కలశ అభిషేకము,9 నుండి 12 గంటల వరకు విష్వక్సేన పూజ పుణ్యాహావచనము,రక్షాబంధనము,అఖండ జ్యోతి స్థాపన,అంకురార్పణ,అగ్ని ప్రతిష్ట,మధ్నాహ్నికారాధన,మహానివేదన,శాత్తుమఱై తీర్థ ప్రసాద వినియోగము,సాయంత్రం 6 గంటల నుండి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, సాయమారాధన,దివ్య ప్రబంధ పారాయణము,సాయంత్రం 7.30 నిమిషాలకు యజ్ఞ పూజా కార్యక్రమాలు,నిత్య పుర్ణాహుతి, ఆరాధన,దివ్య ప్రబంధ పారాయణము,నివేదన, మంత్రపుష్పం శాత్తుముఱై,మంగళా శాసనము,తీర్థ ప్రసాద గోష్ఠి,ఉదయం,సాయంత్రం శ్రీ సుదర్శన నారసింహ యాగం (హోమం) ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.5వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు నిత్యవిధి కార్యక్రమాలు,నవకలశ అభిషేకం,నిత్య పూర్ణాహుతి,ఉదయం 10 గంటలకు శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి తిరుకళ్యాణ మహోత్సవం,నివేదన,శాత్తుముఱై,మంగళా శాసనము,తీరనద ప్రసాద గోష్ఠి,ఉదయం,సాయంత్రం శ్రీ సుదర్శన నారసింహ యాగం (హోమం) ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు.6వ తేదీ సోమవారం ఉదయం 5 గంటల నుండి నిత్య పూజా కార్యక్రమాలు,యజ్ఞ కార్యక్రమాలు,మహా పూర్ణాహుతి, శత ఘటాభిషేకం,అలంకరణ,పంచహారతులు,నివేదన శాత్తుముఱై,చక్రస్నానం,తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం 5.30 నిమిషాలకు సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం,సాయమారాధన,ఋత్విక్ సన్మానం,యాజమాన్య ఆశీర్వచనము, నివేదన,శాత్తుముఱై,మంగళాశాసనము,తీర్థ ప్రసాద గోష్ఠి,స్వామి వారి పల్లకి సేవ,పవళింపు సేవ కార్యక్రమం పరిసమాప్తి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## విద్యుత్ షాక్‌తో గుర్తు తెలియని యువకుడు దుర్మరణం



నార్సింగి, మే 3 ప్రభాతవార్త : విద్యుత్ షాక్ తగిలి గుర్తు తెలియని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం... గండిపేట మండలం మంచిరేల గ్రామం హాల్‌మార్క్ అపార్టుమెంట్ వేనుక ఉన్న హైటెన్షన్ వైర్లకు తగలి మంటలు మండి ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు ఈ ఘటనను గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దుర్మరణం చెందిన వ్యక్తి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడు 25.సంవత్సరాల వయసు కలిగి ఉంటాడని, చేతిపై ఒక కడియం మాత్ర మే ఉందని, శరీరమంతా కాలిపోయి, సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడని పోలీసులు తెలిపారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే నేరుగా నార్సింగి పోలీసు స్టేషన్‌కు గాని, 100.కు గాని ఫోన్‌చేసి సమాచారం అందించాల పేర్కొన్నారు.

## యువత క్రీడలతోనే స్నేహసంబంధలు మెరుగుపడుతాయి

కొత్తూర్, మే 3, ప్రభాతవార్త : యువత క్రీడలతోనే స్నేహసంబంధలు మెరుగుపడుతాయని ఎంపీపీ పిస్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూర్ మండలంలోని గూడూరు గ్రామంలో గూడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీపీ పిస్నింటి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మూడు రోజులపాఉ నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొననున్నాయని, వారికి స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేసి క్రీడల ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డిని క్రీడాకారులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని, తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడాకారులు గెలుపోటములను ఒకే విధంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు,మాజీ సర్పంచ్‌లు బ్యాగరి సత్తయ్య, కాట్నా రాజు, రవినాయక్, మాజీ ఉపసర్పంచ్‌లు దయానంద్‌గుప్తా, దయ్యాల మల్లేష్, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దుగౌడ్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సదానంద్, జయేందర్‌రెడ్డి, రాజు, వెంకటేశ్, శ్రీశైలం, శ్రీరాములు, రాములుగౌడ్, దయ్యాల పాండు, సలీం, మధుసూదన్‌రెడ్డి, నరేందర్, విశాల్ ఉన్నారు.

### ఈనెల 5న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

షాబాద్, మే 3, ప్రభాతవార్త : షాబాద్ మండల పరిధిలోని వెలగపూడి విమళావతి శ్రీసరస్వతి శిశుమందిర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ ఈకార్యక్రమానికి శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యాపీఠం నుండి దక్షిణ మధ్య క్షేత్ర ప్రముఖ్ లింగం సుధాకర్‌రెడ్డి, పాఠశాల దోనర్ వెలగపూడి సుధాకర్‌రావు హాజరవుతున్నారన్నారు.

## ఘనంగా శ్రీ గంగా లలితా కామేశ్వరీ సమేత శ్రీ సిద్దేశ్వరస్వామి వార్షికోత్సవాలు



కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో వెలసిన శ్రీగంగా లలితా కామేశ్వరీ సమేత శ్రీ సిద్దేశ్వరస్వామివార్శికోత్సవ వేడుకలలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, దేవరకొండ శ్రీనివాస్, సత్తిరెడ్డి తదితరులు

కుత్బుల్లాపూర్, మే 3 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో వెలసిన శ్రీగంగా లలితా కామేశ్వరీ సమేత శ్రీ సిద్దేశ్వరస్వామివార్శికోత్సవ వేడుకలు శుక్రవారం కన్నులపండువగా జరిగాయి. కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటరు కె.ఎం.గౌరీష్, దేవరకొండ శ్రీనివాస్ సత్తిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ:శాంతులతో మెలగాలని కోరారు. ప్రతిఒక్కరూ శారీరక, మానసికంగా ఎదుగుదలకు దైవప్రార్థనలు దోహదపడతాయని అన్నారు. మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ ప్రతియేడూ ఆలయంలో నిర్వహించే వేడుకల ద్వారా భక్తులకు మంచి సందేశాన్ని పంపుతున్న ఆయల నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి కృషిచేయడంద్వారా తమపూర్తి సహాయ, సహకారాలను అందిస్తానని గౌరీష్ హామీఇచ్చారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో వెలసిన శ్రీగంగా లలితా కామేశ్వరీ సమేత శ్రీ సిద్దేశ్వరస్వామి వారి 14వ వార్శికోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ నిర్వాహకులను, పద్మానగర్ ఫేజ్-2 సంక్షేమసంఘ ప్రతినిధులు మురళి, విశ్వనాధ శర్మ, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు సుధాకర్‌గౌడ్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలతో మహిళలకు ఇబ్బందులు

**రాచకొండ సీపీకి బాధితురాలు ఫిర్యాదు**

**రూ.4 లక్షలు సీజ్ చేసిన పోలీసులు**

ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త: బ్యాంకులో బంగారం కుదువపెట్టి డబ్బులు తీసుకొని వెళ్తుండగా ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితురాలు అండాలు రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషికి ఫిర్యాదు చేసింది. పోచారం మున్సిపల్ అన్నోజీగూడకు చెందిన గృహిణి అండాలు తన కూతురు అవసరం నిమిత్తం ఈనెల 2న ఘట్‌కేసర్‌లోని యూనియన్ బ్యాంకులో బంగారం కుదువపెట్టి రూ. 4 లక్షల నగదు డ్రా చేసుకొని ఇంటికి వెళ్తుండగా ఘట్‌కేసర్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నికల నేపధ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ఆమెను ఆపి తనిఖీ చేయగా రూ.4 లక్షలు ఉండటంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బ్యాంకులో బంగారం కుదవపెట్టిన రశీదు చూపించినా గానీ వదలిపెట్టకుండా డబ్బులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవియెన్స్ కమిటీకి పంపించారని తెలిపారు. డబ్బులు తీసుకువెళ్లే సమయంలో ఆధారాలు చూపిస్తే వదిలి వేయకుండా సీజ్ చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారణ జరిపి డబ్బులు ఇప్పించాలమని ఆమె సీపీకి విజ్ఞప్తి చేశారు.

### ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు.. సవాళ్లు

ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆరు రోజుల పాటు ఎస్‌డిపి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఏయూ ఐటీ విభాగం అనురాగ్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్-ఇన్నోవేషన్స్ (ఏసీఈ) సహకారంతో 'ప్రొఫెషనల్ టీచర్ కెరీర్‌ను నిర్మించడం-అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై స్టాఫ్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఈనెల 7 వరకు నిర్వహిస్తున్నారు. వాస్తవాన్ని అర్థం చేసుకోవడం, ప్రొఫెషనల్ టీచర్‌గా మారడం ప్రతిఫలదాయకం, డిమాండ్‌తో కూడుకున అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్‌డిపి యూనివర్సిటీ నిర్మాణం, పనితీరు, భాధ్యతలను తెలియజేశారు.

## రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మైక్రో అబ్జర్వల కేటాయింపులు

### ఎన్నికల పరిశీలకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 3, ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎన్నికల నిర్వాహణలో భాగంగ మైక్రో అబ్జర్వలను ఆన్‌లైన్ ద్వారా ఎన్నికల జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సమక్షంలో రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరిగింది. కేటాయించిన వారికి ఈ నెల 7వ తేదీన జెఎన్‌టియు కూకట్‌పల్లిలో సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా ఆద్వర్యంలో ట్రైనింగ్‌లు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఇఓ విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి నుండి పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని నేటి నుండి మే 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.కావున పోలీసులు అధికారులు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిధులు ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు ,ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్‌లు సభలు,సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా,ప్రజాధనానికి నష్టం కలిగే ఏ విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని ఎస్పీ తెలిపారు.జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని,అనుమతులు లేకుండాపై చర్యలకు పాల్పడిన ,చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.


IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT: L.B. NAGAR
O.S. NO. 82 OF 2023
Between:
Pendum Chandrakala ...Plaintiff
AND
Karingula Praveen Kumar ...Defendants
To,
1. Karingula Praveen Kumar, S/o. K. Sathaiah, Aged about 39 years, Occ. - Pvt. Employee, R/o. 8-10-38/4, Karmanghat, Hyderabad.
2. Raju, S/o. Not known to the plaintiff, Aged about 51 years, Occ. - Business, R/o. Plot No. 15 (P), situated on the Southern side of 8-10-38/4 (defendant No.1's House), Karmanghat, Hyderabad.
Sir,
Please take notice that my client, Smt. Pendum Chandrakala has filed a Civil Suit for recovery of possession and permanent injunction, against No. 1 & 2 of you vide O.S. No. 82 of 2023 on the file of IV Addl. Senior Civil Judge, R.R. District, at L.B. Nagar and that the above suit is posted for your appearance on 12-06-2024. Kindly be present either personally or through your advocate on 12-06-2024 at 10.30 A.M. in the above said court, failing which the matter will be heard and disposed off as per law.
//BY THE ORDER OF THE COURT//
Sd/- S. PRASHANTH KUMAR, T. ANITHA,
Room No. 24 to 26, 1st Floor, Shri Ramana Towers, Boggulakunta X Roads, Hyderabad.

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT: L.B. NAGAR
I.A.NO. 200 OF 2024 IN O.S. NO. 82 OF 2023
Between:
Pendum Chandrakala ....Petitioner/Plaintiff
AND
Karingula Praveen Kumar ...Respondents/Defendants
To,
1. Karingula Praveen Kumar, S/o. K. Sathaiah, Aged about 39 years, Occ. - Pvt. Employee, R/o. 8-10-38/4, Karmanghat, Hyderabad.
2. Raju, S/o. Not known to the plaintiff, Aged about 51 years, Occ. - Business, R/o. Plot No. 15 (P), situated on the Southern side of 8-10-38/4 (defendant No.1's House), Karmanghat, Hyderabad.
Sir,
Please take notice that my client, Smt. Pendum Chandrakala has filed a Civil Suit for recovery of possession and permanent injunction, against No. 1 & 2 of you vide O.S. No. 82 of 2023 on the file of IV Addl. Senior Civil Judge, R.R. District, at L.B. Nagar and that the above suit is posted for your appearance on 12-06-2024. Kindly be present either personally or through your advocate on 12-06-2024 at 10.30 A.M. in the above said court, failing which the matter will be heard and disposed off as per law.
//BY THE ORDER OF THE COURT//
Sd/- S. PRASHANTH KUMAR, T. ANITHA,
Room No. 24 to 26, 1st Floor, Shri Ramana Towers, Boggulakunta X Roads, Hyderabad.

PUBLIC NOTICE
BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL: AT PALACE HEIGHTS BUILDING: ABIDS : HYDERABAD
S.A.No. 200 OF 2023
Between:
G. Srinivas S/o. Late Sri. G. Kashanna ...Appellant/Petitioner
AND
The Andhra Pradesh State Financial Corporation & Others ....Defendants/Respondents
To.
2. Dr. Smt. K. Ramya W/o. K. Anil Kumar, H.No.5-11-578, Vidhyaranya puri, Hanamkonda, Warangal-506001. (Defendant No.2/ Respondent No.2)
4. Sri. N. Poornachander Rao, S/o Shivaiah, Aged about: 65 yrs, Occ: Business, R/o. Dwarkanagar Colony, Dargah, Hyderabad-500008. (Def No.4/Respt No.4)
5. Yusuf Khan, C/o. Sri. Shyam Singh, Aged: Major, Occ: Business, R/o. 9-3-121, Rejimental Bazar, Secunderabad.
7. Mr. C.V. Chary S/o. Naga Charyulu, R/o. 3-9-61. Sharada Nagar, Ramanthapur, Hyderabad-500013.
Take notice that the above mentioned S.A.No.200 of 2023 is posted on 11.06.2024, for your appearance. Hence, you are required to appear either in person or through your counsel, failing which the matter may be decided in your absence.
"BY THE ORDER OF COURT"
Sd/- M/S. SHARAD SANGHI & ASSOCIATES
Advocates
H.No.5-8-277 to 279, Flat No.302, Vansh Towers, Mahesh Nagar Colony, Nampally Station Road, Hyderabad-500001.
Cell No: 98480 50544,
E-mail: Sanghisharad@gmail.com

MAHAVEER CO-OPERATIVE URBAN BANK LIMITED.,
HEAD OFFICE – 7-1-59/7, Opp: Indian Bank, Beside Plastic World , Ameerpet , Hyderabad – 500016, Mail Id - ho@mahaveerbank.com
POSSESSION NOTICE
(For Immovable Property)
[ Rule 8(1) ]
Whereas,
The undersigned being Authorized Officer of the Mahaveer Co-operative Urban Bank Ltd., H.O. Ameerpet , Hyderabad under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest [Act 2002 (54 of 2002)] and in exercise of powers conferred u/s 13 (12) read with (Rule 3) of Security Interest (Enforcement) Rules 2002, issued demand Notice dated 27-10-2023, calling upon borrower **Sadhule Shiva Ramulu** , S/o Balakistaiah R/o – H.No. 17-2-578/18, Kurmaguda, Saidabad, Hyderabad-500059.
Borrower and Property owner **Sadhule Shiva Ramulu** , S/o Balakistaiah R/o – H.No. 17-2-578/18, Kurmaguda,Saidabad, Hyderabad-500059 to repay the amount mentioned in notices of
1) Term loan account No : **003611200000018 Rs.5,63,591/- (Rupees Five Lakhs Sixty Three thousand Five hundred Ninety One Only)** which includes interest up to 31-03-2024 within 30 days from the date of said notice **Dt:-26-04-2024.**
2) Term Loan Account No: **003611200000024 Rs.2,94,135/- (Rupees Two Lakhs Ninety Four Thousand One hundred thirty five Only)** which includes interest up to 31-03-2024 within 30 days from the date of said notice **Dt:-26-04-2024.**
**TOTAL AMOUNT : 8,57,726/- (Rupees Eight Lakhs Fifty Seven Thousand Seven Hundred And twenty six Only )With future interest from 01.04.2024.**
The borrower having failed to repay the amount, notice is hereby given to the borrower , property owner, guarantor, and Public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him under section 13 (4) of said Ordinance read with Rule 8 of the Security Interest (Enforcement) Rules,2002 on this the
**18th Day of January 2024.** The borrower having failed to repay the amount, notice is hereby given to the borrower , property owner, guarantor, and Public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him under section 13 (4) of said Ordinance read with Rule 8 of the Security Interest (Enforcement) Rules,2002 on this the **18th Day of January 2024.**
**The borrower, Property Owner and the Guarantors and Public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the Mahaveer Cooperative Urban Bank Ltd. for an Amount Rs. 8,57,726/- (Rupees Eight Lakhs Fifty Seven Thousand Seven Hundred And twenty six Only)**which includes interest up to 31-03-2024 within 30 days from the date of said notice **Dt:-26-04-2024. The borrower's attention is invited to provisions of sub-section (8) of Section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.**
DESCRIPTION OF IMMOVABLE PROPERTY
1. All that the Piece and parcel of House No.17-2-578/18 consisting of ground and first floor adm 54.5 Sq.Yards Situated at Bharath Nagar Madanapet Hyderabad. Belongs to Sadhule Shiva Ramulu.
Date : 26-04-2024
Place : Hyderabad
For Mahaveer Co Op Urban Bank Ltd
Sd/-
(Vijay Kumar Chowdhury)
MD/CEO/Authorized Officer
Copy to Property Owner Sadhule Shiva Ramulu, 17-2-578/18, Kurmaguda, Saidabad, Hyderabad – 500059
Copy to Guarantor's Mr. Aleti Srishailam, Plot NO 141, Road No-6, Suryanagar colony, Hayath Nagar
Copy to Guarantor's Mr.Bolla Harish, 18-2-483/3, 7,Temple, Jangammet, Falaknuma, Charminar, Hyderabad - 500079
Copy to All Occupant's

## కార్పొరేటర్ పార్టీని వీడితే నష్టమేమి లేదు

### పార్టీకి వెన్నుపోటు పొడిచిన రాగులను ప్రజలు క్షమించరు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జక్కిడి తదితరులు

**వనస్థలిపురం, మే 3 ప్రభాతవార్త :** వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి జరిగే నష్టమేమి లేదని సీనియర్ నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం సీనియర్లకు కాకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వెంకటేశ్వర్‌రెడ్డి కార్పొరేటర్ టికెట్ ఇస్తే నాయకులు, కార్యకర్తలు కష్టపడి కార్పొరేటర్‌గా గెలిపించామన్నారు. సిద్ధాంతాలు పక్కనబెట్టి కన్న తల్లి లాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వెంకటేశ్వర్‌రెడ్డిని ప్రజలు క్షమించరని అన్నారు. మొదటి నుండి ఆయనకు పార్టీ మారే ధోరణిలో ఉన్నాడని చివరకు నైజం బయట పడిందన్నారు. కార్పొరేటర్ పార్టీ మారినంత మాత్రాన నష్టం జరిగేదేమిదేమి లేదన్నారు. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధిష్టానంపై సైతం ఆలోచించాల్సిన అవసరముందని, పార్టీ ఉండి, పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కల్పిస్తు బాగుంటదని అన్నారు. ఇలాంటి వ్యక్తులు పార్టీలో ఉంటే పార్టీకి మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్ కుమార్, చిన్నా యాదవ్, భగీరథ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన చంపాపేట మహిళలు



కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్‌కు చెందిన మహిళలు

**సైదాబాద్, మే 3 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ మహిళలు కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రజని, లక్ష్మి, నాగమణి, వెన్నెల, స్రవంతిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ధర్మకర్త బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి గణపతి ఆలయ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మే 3 ప్రభాతవార్త :** ఉప్పల్ సౌత్ స్వరూప్‌నగర్‌లోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వార్షికోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మి గణపతి ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, అన్న బాలకృష్ణ, సుక్క కిరణ్, కడిగె శేఖర్, పలువురు ఆలయ కమిటి నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజశేఖర్ రెడ్డి

**సైదాబాద్, మే 3 ప్రభాతవార్త :** లింగోజిగూడ డివిజన్ కాకతీయ కాలనీకి చెందిన బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి తో పాటు మరో పది మంది గురువారం రాత్రి లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు, ఎన్నికల భాగస్వామ్యంపై (స్వీప్) అవగాహన కార్యక్రమం



ఓటు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులచే ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

**తుర్కయంజాల్, మే 3 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మునిసిపల్‌లో స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తుర్కయంజల్ మునిసిపాలిటీ, ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని పెంపొందించడంకోసం మే 3వ తేదీన మునగనూర్ విజయ ఫార్మసీ కాలేజీలో ప్రత్యేక ఓటరు నమోదు, ఎన్నికల భాగస్వామ్యం (స్వీప్) అవేర్‌నెస్ క్యాంపెయిన్‌ను నిర్వహించారు. ఓటింగ్ ప్రాముఖ్యతను తెలియజేసి, ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటు వేయడంలో అర్హులైన ప్రతి ఓటరు పాల్గొనేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్, మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఈఈ హరీష్, శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్, జవాన్ సుధాకర్, శివకార్తీక్, కళాశాల యజమాన్యం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్‌డ్రెయిన్‌ను తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదు : కార్పొరేటర్ దర్పల్లి



బాక్స్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, మే 3 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియ కాలనీ నుంచి వడ్డెర బస్తీ వరకు సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన బాక్స్ డ్రెయిన్‌ను తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం జనప్రియ కాలనీ నుంచి వడ్డెరబస్తీ వరకు బాక్స్ డ్రెయిన్‌ను జిహెచ్ఎంసి నిధులతో నిర్మించడం జరిగింది. అయితే కొద్ది రోజులుగా వైఎస్ఆర్ గార్డెన్ వెనుక వైపు భూ యజమాని జిహెచ్ఎంసి నిర్మించిన బాక్స్ డ్రెయిన్‌ను కాదని తమకు అనుకూలంగా ఉండేలా తానే స్వంతంగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నారని దీని వల్ల గతంలో వలె దాదాపు 22 కాలనీలు వరదముంపుకు గురయ్యే ప్రమాదముందని ఆయా కాలనీవాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయడంతో గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు చేపడితే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్మించిన బాక్స్ డ్రెయిన్‌ను తొలగిస్తే ఊరుకునేది లేదని, గతంలో సదరు యజమాని ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. బాక్స్ డ్రెయిన్ పక్క నుంచి 30 ఫీట్ల రోడ్డును నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనప్రియ అపార్ట్‌మెంటు వాసులు, సాయినగర్ కాలనీ, వెడ్డెర బస్తీ, భాగ్యనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



మంత్రి శ్రీధర్‌బాబు, వేణుగోపాలచారిని సన్మానిస్తున్న శ్రీనివాసరావు

**ఎల్.బి.నగర్, మే 3 ప్రభాతవార్త:** బ్రాహ్మణులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లె శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారిని కలిసి గురువారం మనిపల్లి శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలందిస్తున్న బ్రాహ్మణ అభ్యర్థులకి, వివిధ కార్పొరేషన్‌లలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. అందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకి పూర్తి సహకారం అందిస్తామని మునిపల్లె శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునందన్, నాగరాజు, భాస్కరమూర్తి, వి.సుబ్బారావు, మంగురాఘవరావు, శ్రీనివాస్‌రావు, విజయలక్ష్మి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్‌కుమార్ మరణం పార్టీకి తీరనిలోటు



కుంట్లూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, మే 3 ప్రభాతవార్త:** సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామం రావినారాయణరెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అంజన్‌కుమార్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నాయకులు వేణుగోపాలచారి, కేతరాజు నర్సింహ, పొన్నాలయాదగిరి, దాసరి ప్రసాద్, కాటిఅరుణ పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ నివాళులు



మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న నాయకులు

**మలక్‌పేట, మే 3 ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ వర్ధంతి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ దేశానికి చేసిన సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ మరులేనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాఫర్ ఇక్బాల్, రేవంత్‌రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




బడంగ్‌పేట్‌లోని న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి: చిత్రంలో కాలేజీ కార్యదర్శి డాక్టర్ రామావత్ పాండు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ తదితరులు (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## తాము కాంగ్రెస్‌లో చేరలేదు: వెంకటాద్రి నివాస్ అసోసియేషన్ నాయకులు



ఆనంద్‌రెడ్డి, రాంరెడ్డిలను కలిసిన వెంకటాద్రి నివాస్ కాలనీ సంఘం నాయకులు

**సరూర్‌నగర్, మే 3 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో ఉన్న తాము కాంగ్రెస్ పార్టీలో చేరలేదని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్‌లోని వెంకటాద్రి నివాస్ సంక్షేమానికి చెందిన అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున్‌లు స్పష్టం చేశారు. శుక్రవారం వారు బడంగ్‌పేట్ పిఎంఆర్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రామిడి రాంరెడ్డిలను కలిసి తాము కాంగ్రెస్‌లో చేరినట్లు జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని వెల్లడించారు. గత నెలలో వ్యాపారవేత్త విజయ్‌మోహన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత చప్పిడి సంతోష్‌రెడ్డిలతో తుక్కుగూడలోని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లామే తప్ప అక్కడ కాంగ్రెస్ పార్టీలో మాత్రం చేరలేదని వివరించారు. తాము బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని వారు గులాబి కండువాలు వేసుకొని మరీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్‌గూడలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, మే 3 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని బలరాంనగర్, సఫిల్‌గూడలోని శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 28వ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ప్రజలు తప్పకుండా చెప్తారన్నారు. అధికారంలోకి రాక ముందు ఒకమాట చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోయారాన్నరు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టి.ఆర్.ఎస్ నాయకులు సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అలరింపజేస్తున్న సంగీత విభావరి

### ఘనంగా త్యాగరాజస్వామి జయంతి వేడుకలు




వీణ మృదంగం వాయిస్తున్న సుందరి, కౌండిన్య

**ఎల్.బి.నగర్, మే 3 ప్రభాతవార్త:** భారతీయ కళా సమితి ఆధ్వర్యంలో సద్గురు శ్రీత్యాగరాజస్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా ఆర్కేపురం డివిజన్ అల్కాపురి పార్కులో సంగీత విభావరి కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. కళాకారుల కచేరీ కార్యక్రమం సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. జయంతి ఉత్సవాలలో భాగంగా కె.సుందరి, బి.హరిప్రియ, వివిఎస్‌పిజి.శివాని, డిఎస్ఆర్.మూర్తి కొల్లూరి శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో సంగీత విభావరి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర గ్రంధాలయం మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, రైల్వే మాజీ జనరల్ మేనేజర్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహిస్తున్న కృష్ణతాండవ ఏమని అతిథులను శాలువాతో సత్కరించారు.

## 10వ తరగతి ఫలితాలలో సత్తా చాటిన ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హైస్కూల్ విద్యార్థులు



ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ తదితరులు

**మలక్‌పేట, మే 3 ప్రభాతవార్త :** 10వ తరగతి ఫలితాలలో ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హైస్కూల్ విద్యార్థులు తమ సత్తాను చాటారని పాఠశాల ప్రిన్సిపల్ నాచం సుధాకర్ పేర్కొన్నారు. చాదర్‌ఘాట్‌లోని పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంతో పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ బిల్‌కుస్ ఫాతిమా, ఉపాధ్యాయులు కృష్ణకుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**హయత్‌నగర్, మే 3 ప్రభాతవార్త:** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామం సర్వేనెంబరు 85 ఈర్లగుట్టలో కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈర్లగుట్టలో 15 సంవత్సరాల క్రితం పట్టాలు పొందిన 20 కుటుంబాలు ఇళ్ల నిర్మాణం చేసుకుని జీవనం సాగిస్తున్నాయన్నారు. కాగా పక్కనున్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని ఇళ్లన్న కొంత మంది ఆక్రమించి ఎలాంటి సర్టిఫికెట్లు లేకున్నా అక్రమంగా ఇళ్లను నిర్మించుకుంటున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే అబ్దుల్లాపూర్‌మెట్ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూమి ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు విన్నవించారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, మే 3 ప్రభాతవార్త :** సీనియర్ భారస పార్టీ ఉద్యమకారులు దూసరి మధుగౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్‌కు చెందిన ఇతర పార్టీల యువకులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో భారాస పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువత భారాస పార్టీ వైపు చూస్తోందని తెలిపారు. భారాసతోనే అభివృద్ధి సాధ్యమని ఈ పార్టీలో చేరామని తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారాస మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేగొని విఠల్‌గౌడ్, రామకృష్ణ, యువత నిఖిల్, రోహిత్, సంపత్, పవన్, హరీష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి : ప్రిన్సిపల్ అప్పారావు



విద్యార్థులకు ఆఫర్ లెటర్లను అందజేస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు

**మలక్‌పేట, మే 3 ప్రభాతవార్త :** విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని దిల్‌సుక్‌నగర్‌లోని అవంతి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు పేర్కొన్నారు. కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ డ్రైవ్ - 2024 మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ సుమారు 15 కంపెనీలు దాదాపు 250 ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకు రావడం జరిగిందని, మెగా జాబ్ డ్రైవ్‌లో అవంతి విద్యార్థులతోపాటు ఇతర కళాశాలలకు చెందిన 500ల మంది విద్యార్థులకు జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేసారు. జాబ్ మేళాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమలుకు నోచుకోని హామీలపై గద్దె నెక్కిన కాంగ్రెస్: అరవింద్‌శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్

**ఎల్.బి.నగర్, మే 3 ప్రభాతవార్త:** అమలుకు నోచుకోని అబద్ధాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం మళ్ళీ అబద్ధాల హామీలతో ప్రజల ముందుకు వచ్చి మాయమాటలు చెబుతున్నారని మహేశ్వర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. శుక్రవారం సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాలతో కాంగ్రెస్, దేవుడి పేరుపై బిజెపి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. దీంతో ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన ఆకుల అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో రెడ్లకే గౌరవం ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గౌరవం లేదన్నారు. కేఎల్ఆర్‌కు నియోజకవర్గంపై అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంకిరెడ్డి, అశోక్, రిషి, సుధామ, ఇస్మాయిల్, జహీర్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం : సామ రంగారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సామ, కార్పొరేటర్లు

**హైదరాబాద్, మే 3 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ మతపరమైన రిజర్వేషన్స్‌కు మాత్రమే వ్యతిరేకమని, మతపరమైన రిజర్వేషన్ ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రేజర్వేషన్లు పెంచుతామని తమ నాయకత్వం ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూ వస్తుందని కానీ దీనిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో లబ్ది పొందడంకోసం బీజేపీ పై తప్పుడు ప్రచారం చేస్తుందని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తూన్నామని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి పెర్కొన్నారు. ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ కేవలం అధికార పార్టీ ఃఖీఖీ పై ఉన్న వ్యతిరేకతతో 6 గ్యారింటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి వచ్చిందని, కేవలం ఒక్క కుటుంబం కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. గత పది ఏళ్ళుగా నరేంద్ర మోడీ అందించిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు, దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు .దేశ అభివృద్ధి పై మాట్లాడానికి ఏంలేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగా రేజర్వేషన్ల రద్దు పేరుతో తెర లేపి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. అమిత్ షా గారి వ్యాఖ్యలను సీఎం రేవంత్ అండ్ సోషల్ మీడియా టీం మార్ఫింగ్ చేసిన విషయం బయట పడి అరెస్టులైనా గాని సిగ్గులేకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు బీజేపీ ఎస్టీ, ఎస్సీ, ఓబీసీల రిజర్వేషన్ రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తూ.. ఎన్నికలలో లబ్ది పొందాలని చూస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని అబద్ధాల ప్రచారాలు చేసిన ప్రపంచం నలుమూలలనుండి నరేంద్ర మోడీకి అత్యంత మద్దతు తెలుపుతున్నారన్నారు. తెలంగాణలో ఓఖ ఎన్నికలలో బీజేపీ పార్టీ 12 స్థానాల్లో గెలవబోతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పత్రిక సమావేశాల్లో కార్పొరేటర్లు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలేదని కార్పొరేటర్లను దుయ్యబట్టారు మరి అలాంటప్పుడు అసమర్థత బీజేపీ కార్పొరేటరును ఎందుకు తమ పార్టీలోకి ఆహ్వానించారు అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచి 5 సంవత్సరాలలో ఏ ఒక్క రోజు ఎల్.బి నగర్‌లో కాలు పెట్టలేదని అన్నారు. నిత్యం ప్రజలలో వుండే బీజేపీ కార్పొరేటర్లను విమర్శించే హక్కు ఆయనకు లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నరసింహరెడ్డి, రంగా నరసింహగుప్తా, వంగ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం జీవన్‌రెడ్డి, పవన్‌కుమార్, లచ్చిరెడ్డి, ప్రేమమహేశ్వర్‌రెడ్డి, బండారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.